# కాంగ్రెస్ ఆరుమాటలతో ఆగంకాకండి

◆ బీఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి
◆ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు



పట్టణ వ్యాపార సముదాయాల్లో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి, నవంబర్ 2: ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు ప్రజలముందుకు వస్తున్నారని, వారు చెప్పే ఆరు మాటలు విని ఆగం కాకండని బీఆర్ఎస్ ఎన్నికల నియోజకవర్గ సమన్వయ కర్త ప్రమోద్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా మొదలుకొని బస్సుడిపో రోడ్డు, కొత్తబస్టాండ్,రామాలయం వీధి రోడ్డు, మర్రికుంట వరకు రాజీవ్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, జిల్లా అధికారి ప్రతినిధి వాకిటి శ్రీధర్, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలతో కలిసి పార్టీ అభ్యర్థి మంత్రి నిరంజన్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పట్టణ అభివృద్ధి కోసం రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించి 85శాతం పూర్తి చేసి పట్టణానికే కొత్తరూపు తీసుకొచ్చారన్నారు. గతంలో ఏ నాయకుడు చేయనంతగా అభివృద్ధిని పట్టణంలో చేశారన్నారు. అన్యాక్రాంతమవుతున్న చెరువులను అధునీకరించి ట్యాంక్ బండ్‌లు మార్చిన ఘనత నిరంజన్‌రెడ్డిదన్నారు. ఎన్నికల ముందు వచ్చే నాయకుల మాటలు నమ్మితే వనపర్తి ప్రగతి మరో 30 ఏండ్ల వెనక్కి వెళ్తుందన్నారు. గతంలో వచ్చిన ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలను నిలబెట్టుకోలేని సోమరిపోతు నాయకులు, నేడు ఒక్క ఇంజినీరింగ్ కళాశాల ఏమీ మెడికల్, వ్యవసాయ, మత్స్య, నర్సింగ్ ప్రైవేట్ కాదు, ఏకంగా ప్రభుత్వ కళాశాల ఏర్పాటే కాక భవనాలను కూడా మంజూరు చేయించిన కృషి శీలుడన్నారు. ప్రజ అవసరాలను గుర్తెరిగిన నాయకుడు నీళ్ల నిరంజన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, కౌన్సిలర్లు బండారుకృష్ణ, పాకనాటి కృష్ణ, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, మీడియా సెల్ కన్వీనర్స్ నందిమళ్ల శ్యాం, అశోక్, బీఆర్ఎస్ నాయకులు కోళ్ల వెంకటేశ్ మాదిగ, పరంజ్యోతి, జహంగీర్, బీచుపల్లియాదవ్, నాగవరం వెంకటేశ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, మంద రాము, భరత్, మురళి, బొట్టుశ్రీను తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి

ఖిల్లాఘణపురం, నవంబర్ 2: వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి నిరంజన్‌రెడ్డి కూతురు డాక్టర్ ప్రత్యూష కోరారు. గురువారం మండలంలోని సల్కాలాపూర్‌లో మండల, గ్రామ నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..



కూరగాయల వ్యాపారికి ఎన్నికల మ్యానిఫెస్టోను వివస్తున్న నియోజకర్గ ఎన్నిల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అదేవిధంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాల సరసన వనపర్తి జిల్లాను మంత్రి నిరంజన్‌రెడ్డి నిలిపారన్నారు. నియోజకవర్గానికి సాగునీరు, విద్యా వ్యవస్థలు, వ్యవసాయ రంగానికి అవసరమైన వాటిని, నూతన వైద్య విధానం తదితర వాటిని తీసుకురావడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఖిల్లాఘణపురం వలసలకు నిలయంగా ఉండేదని.. మంత్రి నిరంజన్‌రెడ్డి కృషితో సాగునీటిని తీసుకురావడంతో నేడు తిరిగి ఖిల్లాకు వలసలు పెరిగాయన్నారు. నియోజకవర్గం, మండలంలో చేసిన అభివృద్ధిని చూసి మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని, ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు.

### కేఎల్ఐని మొదట వాడుకున్న ఖిల్లానే..

సల్కలాపూర్‌లో మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యూష ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి పథకాలకు సంబంధించి కరపత్రాలను పంపిణీ చేస్తున్న సమయంలో అక్కడున్న ఓ తాతతో ఆమె ముచ్చటించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్ల నిరంజన్‌రెడ్డి ఖిల్లాఘణపురం మండలానికి సాగు నీరు తీసుకురావడంతోనే 35 సంవత్సరాల తర్వాత గణపసముద్రం నిండి అలుగుపారిందన్నారు. ఎత్తిపోతల పథకాన్ని మొదటగా వాడుకున్న ఖిల్లాఘణపురం మండలం కావడం సంతోషంగా ఉందని తాత చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, జెడ్పీటీసీ సామ్యనాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి, రంగారెడ్డి, వెంకటయ్య, కృష్ణవేణి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

పెద్దమందడి, నవంబర్ 2: మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని గట్లఖానాపూర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడు బుచ్చయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ముచ్చటగా మూడోసారి విజయం సాధిస్తుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో, సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటి ప్రచారంలో ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, గట్లఖానాపూర్ నాయకులు వెంకటస్వామి, రవి, రాములు, వెంకటయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



సల్కలాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి కూతురు ప్రత్యూష

## బీఆర్ఎస్‌లో చేరిన అముదంబండతండా నాయకులు

ఖిల్లాఘణపురం, నవంబర్ 2: మండలంలోని అముదంబండతండాకు చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం సర్పంచ్ రమేశ్ ఆధ్వర్యంలో ఎంపీపీ కృష్ణానాయక్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ముందుగా ఎంపీపీ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా చేసి అన్నివిధాలుగా అభివృద్ధి చేశారని, అదేవిధంగా ఖిల్లాఘణపురం మండలంలో తండాల అభివృద్ధికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని, ఆయన చేసిన అభివృద్ధికి ఆకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరినట్లు పార్టీలో చేరినవారు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. పార్టీలో ప్రతిఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని, రానున్న ఎన్నికల్లో ప్రతికార్యకర్త కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో అముదంబండతండా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎంపీపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న అముదంబండతండా కాంగ్రెస్ నాయకులు

## ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, నవంబర్ 2: నేషనల్ మీన్స్ మెరిట్ కం స్కాలర్‌షిప్ దరఖాస్తుల గడువును పొడిగించినట్లు జిల్లా విద్యాధికారి నరహరి తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించేందుకు ఈ నెల 7వరకు దరఖాస్తు గడువు పొడిగించారని అర్హులైన అభ్యర్థులు http//bsc.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా డీఈడీ (డిప్లొమా ఇన్ ఎలిమెంటరి ఎడ్యుకేషన్) చదువుతున్న విద్యార్థులు, డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫైనల్ టీచింగ్ ప్రాక్టికల్స్ ఈ నెల 14నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా టెక్నికల్ టీచర్స్ పరీక్ష ఆగస్టు 2023లో హైదరాబాద్, హనుమకొండ, నిజామాబాద్, నల్లగొండతోపాటు కరీంనగర్ జిల్లాలో నిర్వహించారని వాటి ఫలితాలు కూడా విడుదలయ్యాయని పేర్కొన్నారు. పరీక్ష మెమోను www.bsctelangana.gov.in వెబ్‌సైట్‌లో సర్టిఫికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టి వేత

గోపాల్‌పేట, నవంబర్ 2: ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు ఒక జేసీబీని పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై వెంకటేశ్వర్లు కథనం మేరకు.. మండలకేంద్రానికి చెందిన పుల్లయ్య ట్రాక్టర్లతో గురువారం చెన్నూరు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. ఇసుక ట్రాక్టర్లతోపాటు, ట్రాక్టర్లకు ఇసుక లోడ్ చేసేందుకు ఉపయోగించిన జేసీబీని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**
★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

**BUSINESS OFFER**
★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PUBLIC NOTICE FOR CHANGE OF NAME**
I, **M A HAMID SIDDIQUI** (New Name) S/o **M A WAHEED SIDDIQUI,** previously called **MOHAMMED ABDUL HAMID SIDDIQUI** (Old Name) R/o H. No. 1-4-134-A-9/2, , kn Colony New Prem Nagar Street at Mahabubnagar Town and District Telangana State-509001, do here by Change My Name From **MOHAMMED ABDUL HAMID SIDDIQUI** (Old Name), to my subscribing name **M A HAMID SIDDIQUI** (New Name) with Immediate effect. And from today **MOHAMMED ABDUL HAMID SIDDIQUI** is known to be as **"M A HAMID SIDDIQUI".**

**PLOT FOR SALE**
★కల్వకుర్తి నుండి జడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794